అదానీ చేతికి ఓరియంట్ సిమెంట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: అదానీ కన్ను పడిందంటే చాలు అది భస్మం కావాల్సిందే..అన్నట్టు సాగుతున్నది ఆయన తీరు. దేశీయ వ్యాపార సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా ఎదుగుతున్న గౌతమ్ అదానీ..సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పలు సిమెంట్ కంపెనీలను హస్తగతం చేసుకున్న అదానీ తాజాగా తన కన్ను ఓరియంట్ సిమెంట్‌పై పడింది. దక్షిణాదితోపాటు ఉత్తరాది మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వేగంగా ప్రణాళికలు రచిస్తున్నారు. దీంట్లో భాగంగానే సీకే బిర్లా గ్రూపునకు చెందిన ఓరియంట్ సిమెంట్‌ను రూ.8,100 కోట్లతో కొనుగోలు చేయడానికి ముందుకొచ్చారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ తయారీగా వెలుగొందుతున్న అంబుజా సిమెంట్..సీకే బిర్లాతోపాటు నిర్దిష్ట వాటాదారులకు చెందిన 46.8 శాతం వాటాను రూ.3,791 కోట్లతో కొనుగోలు చేయబోతున్నది. దీంతోపాటు మరో 26 శాతం వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కొనుగోలుకు అయ్యే నిధులను అంతర్గత వనరుల ద్వారా సేకరిస్తున్నది. ఈ ఏడాది అంబుజా కొనుగోలు చేసిన రెండో ఒప్పందం ఇది కావడం విశేషం. ఓరియంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న రెండు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. దీంతో అంబుజా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 97.4 మిలియన్ టన్నులకు చేరుకోనున్నది. 2028 నాటికి దేశవ్యాప్తంగా 140 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న అదానీ గ్రూపు చిన్న స్థాయి సంస్థలను కొనుగోలు చేస్తున్నది. తన పోటీ సంస్థయైన అల్ట్రాటెక్ సిమెంట్ కెపాసిటీ 149.5 మిలియన్ టన్నులు.

చిన్న సంస్థలే లక్ష్యం

సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు దేశీయ కుబేరుడు గౌతమ్ అదానీ. ఇప్పటికే పలు చిన్న స్థాయి సంస్థలను తన ఖాతాలో వేసుకున్న ఆయన..ప్రస్తుతం తన కన్ను మధ్య స్థాయి సంస్థలపై పడింది. మూడు నెలల క్రితం హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న పెన్నా సిమెంట్‌ను కొనుగోలు చేసిన ఆయన తాజాగా అతిపెద్ద సంస్థయైన అల్ట్రాటెక్‌ను ఢీ కొట్టడానికి సిద్ధమయ్యారు.

ఓరియంట్ వివరాలు

- **తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కర్నాటకలోని చిత్తాపూర్, రాజస్థాన్‌లో ప్లాంట్లు ఉన్నాయి.**
- **ఈ మూడు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. మరో 81 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన ప్లాంట్లు సిద్ధమవుతున్నాయి.**
- **రాజస్థాన్‌లోని చిత్రఘడ్ వద్ద అధిక నాణ్యత కలిగిన లైమ్‌స్టోన్ గని కూడా ఉన్నది. దీంతో మరో 60 లక్షల టన్నుల కెపాసిటీ కూడా అందుకోనున్నది.**

అదానీ గ్రూపు కొనుగోలు చేసిన సంస్థలు..

- *హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఈ ఏడాది జూన్‌లో ప్రకటించింది.*
- *సౌరాష్ట్రకు చెందిన సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను రూ.5,185 కోట్లతో హస్తగతం చేసుకుంటున్నట్లు గతేడాది డిసెంబర్‌లో ప్రకటించింది.*
- *2022లో అంబుజా సిమెంట్‌ను రూ.51 వేల కోట్లతో మెజార్టీ వాటాను కొనుగోలు చేసింది. ఆ తర్వాతి క్రమంలో వాటాను 63 శాతానికి పెంచుకున్నది.*

సిమెంట్ విభాగాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోళ్లు జరిపాం. దీంతో వచ్చే రెండేండ్లకాలంలో అంబుజా ప్లాంట్ల కెపాసిటీ మరో 30 మిలియన్ టన్నులు పెరగనున్నది. సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడానికి ఇది దోహదం చేయనున్నది.
- కిరణ్ అదానీ, అంబుజా సిమెంట్ డైరెక్టర్

ఇప్పట్లో టారిఫ్‌లు పెంచం: బీఎస్ఎన్ఎల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇప్పట్లో టారిఫ్ చార్జీలు పెంచేది లేదని స్పష్టంచేసింది. ఇప్పటికే టెలికం దిగ్గజాలు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు టారిఫ్ చార్జీలను 30 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. దీనిపై బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ రవి మాట్లాడుతూ..సమీప భవిష్యత్తులో టారిఫ్ చార్జీలను పెంచాలనుకోవడం లేదని, ప్రస్తుతం కస్టమర్ల సంతోషాన్ని, వారి విశ్వాసాన్ని గెలుచుకోవడానికి ప్రయత్నాలను వేగవంతం చేసినట్లు చెప్పారు. కంపెనీకి చెందిన నూతన లోగోను టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వచ్చే ఏడాది లక్ష 4జీ సైట్లను నెలకొల్పాలనుకుంటున్నట్లు, భవిష్యత్తులో 5జీగా మారనున్నాయన్నారు.

నూతన సేవల వివరాలు..

స్పామ్ బ్లాకర్స్: స్పామ్ రహిత నెట్‌వర్క్‌ను అందించేందుకుగాను సంస్థ కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మోసపూరిత ఎస్ఎంఎస్‌లు, కాల్స్‌ను ముందుగా గుర్తించి, ఆటోమేటిక్ వాటిని బ్లాక్ చేయనున్నది.

ఐపీ టీవీ: ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ లైవ్ టీవీ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నది. దీంతో ఎఫ్‌టీటీహెచ్ యూజర్లకు 500 వరకు ప్రీమియం చానెళ్లను అందించనున్నది.

ఏ సమయంలోనైనా సిమ్: సిమ్‌లకోసం ప్రత్యేక కియోస్క్ కేంద్రాలను నెలకొల్పుతున్నది. ఈ కేంద్రాల్లో సిమ్ యాక్టివేషన్, కేవైసీ ఇంటిగ్రేషన్ చేసుకోవచ్చును.

అదానీ సంస్థకు సెబీ నోటీసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: గౌతమ్ అదానీకి చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్‌కు స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గట్టి షాకిచ్చింది. కొంతమంది పెట్టుబడిదారులను పబ్లిక్ వాటాదారులుకు తప్పుగా వర్గీకరించడాన్ని ఆరోపణలపై సెబీ నోటీసులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. రెండో త్రైమాసికపు ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ ప్రతినిధి స్పందిస్తూ..మాకు ఎలాంటి నోటీసులు రాలేదని పేర్కొన్నారు.

టయోటా రుమియన్

బెంగళూరు, అక్టోబర్ 22: ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని టయోటా కిర్లోస్కర్..దేశీయ మార్కెట్లోకి 'రుమియన్' నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. లిమిటెడ్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ మాడల్‌ను ప్రీమియం టీజీఏ ప్యాకేజ్ కింద రూ.20,608 విలువైన ప్రయోజనాలు కల్పిస్తున్నది. ఈ నెల 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ కారు రూ.10.44-13.73 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నది.

9 లక్షల కోట్లు ఆవిరి

భారీగా నష్టపోయిన మార్కెట్లు

ముంబై, అక్టోబర్ 22: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా పెట్టుబడులను తరలించుకుపోవడం, అన్ని రంగాల్లో షేర్లు కుదేలవడంతో సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి పరిస్థితికి తోడు పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకోవడం మదుపరుల్లో ఆందోళన తీవ్రతరమైంది. దీంతో అమ్మకాల బటన్ నొక్కడంతో సెన్సెక్స్ 81 వేల దిగువకు పడిపోయింది. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 930.55 పాయింట్లు లేదా 1.15 శాతం నష్టంతో 80,220.72 వద్ద ముగిసింది. ఆగస్టు 14 తర్వాత సూచీలకు ఇదే కనిష్ఠ స్థాయి ముగింపు. మరో సూచీ నిఫ్టీ కీలక మైలురాయి 24,500ని కోల్పోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 309 పాయింట్లు లేదా 1.25 శాతం నష్టపోయి 24,472.10 వద్ద ముగిసింది. దీంతో మదుపరుల లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. గత కొన్ని రోజులుగా లాభాల్లో కదలాడిన సూచీలు ఒక్కసారిగా కుప్పకూలడంతో మదుపరులు ఏకంగా రూ.9 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,19, 374.52 కోట్లు కరిగిపోయి రూ.4,44,45, 649.22 కోట్లకు(5.29 ట్రిలియన్ డాలర్లు) పడిపోయింది.

తొలిరోజే హ్యుందాయ్‌కి ఎదురుదెబ్బ

స్టాక్ మార్కెట్లో లిస్టైన తొలిరోజే హ్యుందాయ్ మోటర్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇష్యూ ధర కంటే 1.47 శాతం తక్కువ ధరకే లిస్టైన కంపెనీ షేరు మార్కెట్ ముగిసే సమయానికి 7 శాతానికి పైగా నష్టపోయింది. ఇంట్రాడేలో 7.80 శాతం నష్టపోయి రూ. 1,807.05 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 7.12 శాతం నష్టంతో రూ.1,820.40 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈలోనూ 7.16 శాతం నష్టంతో రూ.1,819.60 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1, 47,914.98 కోట్లతో ఐదో అత్యంత విలువైన ఆటోమొబైల్ సంస్థగా అవతరించింది.

పేటీఎం యూపీఐ సేవలకు అనుమతి

పేటీఎంకు చెందిన యూపీఐ సేవలు తిరిగి ప్రారంభంకాబోతున్నాయి. ఆర్బీఐ నిషేధం విధించడంతో ఈ ఏడాది జనవరి నుంచి నెలలుగా నిలిచిపోయిన ఈ యూపీఐ సేవలకు మంగళవారం నేషనల్ పేమెంట్స కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుమతినిచ్చింది. దీంతో పేటీఎం నూతన యూపీఐ తిరిగి ప్రారంభంకాబోతున్నాయి.

81 వేలకు తులం పుత్తడి

లక్ష రూపాయలు దాటిన కిలో వెండి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: బంగారం ధర భగభగమండుతున్నది. రోజుకొక రికార్డు స్థాయికి చేరుకుంటున్న అతి విలువైన లోహాలు మంగళవారం మరో మైలురాయికి చేరుకున్నాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర మరో రూ.350 ఎగబాకి రూ.81 వేలకు చేరుకున్నది. అలాగే కిలో వెండి ఏకంగా రూ.1,500 అధికమై లక్ష రూపాయలు పలికింది. దేశీయంగా పండుగ సీజన్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ర్యాలీ జరగడం వల్లనే ధరలు పెరుగుతున్నాయని ఇల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. రికార్డు స్థాయికి ధరలు చేరుకోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని బులియన్ వర్తకులు హెచ్చరిస్తున్నారు.

ఫీజు బకాయిలు చెల్లించాలి

- **ఆర్ కృష్ణయ్య**

కాచిగూడ, అక్టోబర్ 22: ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకుంటే తెలంగాణలో మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనివ్వకుండా అడ్డుకుంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తెలంగాణలోని 16 లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులను రూ.5,500 నుంచి రూ.20 వేల వరకు పెంచాలని బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బర్కత్‌పుర సర్కిల్‌లో వందలాది మంది విద్యార్థులతో మంగళవారం ఆర్ కృష్ణయ్య ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కాలేజ్ విద్యార్థులకు రూ.4 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ప్రైవేటు యూనివర్సిటీలో అమలు చేయాలని, డే-స్కాలర్‌షిప్పులను ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కోర్సులకు రూ. 20 వేలు పెంచాలని కోరారు. జాతీయ కన్వీనర్ కృష్ణ, బీసీ విద్యా ర్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, వెంకటేశ్, సుధాకర్, వీరన్న, ఉదయ్, రాజ్ కుమార్, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 22: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జీ రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్(పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందిం చే ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశపరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ జలపతి తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో వచ్చే నెల 5 వరకు స్వీకరించనున్నట్టు చెప్పా రు. రూ.500 అపరాధ రుసుముతో 8 వరకు దరఖాస్తులు దాఖలు చేయవచ్చని పేర్కొన్నారు. వచ్చే నెల 9న పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. టీఎస్ఐసెట్-2024లో అర్హత సాధించినవారు పరీక్షకు హాజరుకావాల్సిన అవసరం లేదని, వారు నేరుగా ప్రవేశాలు పొందవచ్చని వివరించారు. వివరాలకు www. ouadmissions. com, www.osmania.ac.in, www.oucde.net వెబ్‌సైట్లలో చూసుకోవాలని సూచించారు.

సర్కారు పంతంతో బీటెక్ సీట్లకు గండి

- **ఫలితంగా 4వేలకు పైగా సీట్లకు కోత**
- **బుధవారంతో ముగియనున్న ప్రవేశాల గడువు**
- **మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సర్కారు**

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): ఈ ఏడాది ఇంజినీరింగ్‌లో సీట్ల కన్వర్షన్, బ్రాంచీల విలీనం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడంతో 4వేలకు పైగా సీట్లకు గండిపడింది. ఏఐసీటీఈ విధించిన ప్రవేశాల గడువు బుధవారంతో ముగియనున్నది. సర్కారు నిర్లక్ష్యం ఫలితంగా ఈ సీట్లు ఉన్నా భర్తీ చేయలేని పరిస్థితి నెలకొన్నది. సోమవారం హైకోర్టు ప్రైవేట్ కాలేజీలకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, ఈ విషయంలో ప్రభుత్వం మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. బీటెక్‌లో సీట్ల కన్వర్షన్‌కు ఈ ఏడాది పలు కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. కాలేజీలు ఈఈఈ, సివిల్, మెకానికల్ కోర్సుల్లో సీట్లను తగ్గించుకుని, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో పెంచుకునేందుకు సిద్ధపడ్డాయి. ఇందుకు జేఎన్టీయూ ఎన్‌వోసీ ఇవ్వగా, ఏఐసీటీఈ సైతం ఆమోదం తెలిపింది. అయితే సీట్ల కన్వర్షన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుచెప్పింది. రాజకీయంగా తమకు అనుకూలంగా ఉన్న కొన్ని కాలేజీలకు మాత్రం ప్రభుత్వం యథేచ్ఛగా అనుమతిచ్చింది. మరో వైపు రాజకీయ కారణాలతో పలు యాజమాన్యాలు నడుపుతున్న కాలేజీల్లో సీట్ల కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వకపోగా ఈ సీట్లు ఏఐసీటీఈ లెక్కల్లో సీఎస్ఈకి మారినట్టుగా ఉండగా, రాష్ట్రం ప్రభుత్వం ఇందుకు అనుమతి ఇవ్వకపోవడంతో ఈ సీట్లకు గండి పడింది. అటు కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వగా, ఇటు ఉన్న సీట్లను భర్తీచేసుకునే అవకాశమివ్వలేదు. దీంతో ఈ సీట్లున్నా భర్తీచేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. దీనిపై కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. హైకోర్టు మాప్ అప్ కౌన్సెలింగ్‌ను నిర్వహించి భర్తీచేయాలని తీర్పు ఇచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ తర్వాత కాలేజీలు మళ్లీ హైకోర్టుకెళ్లగా సోమవారం కాలేజీలకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీనిపై మళ్లీ ప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టుకెళ్లింది. ఇలా ప్రభుత్వం పంతానికి పోవడంతో ఈ సీట్లను భర్తీచేయలేని పరిస్థితి నెలకొన్నది.

ఏటీఎం సెంటర్‌లో కొండ చిలువ

వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో కొండచిలువ ప్రత్యక్షమైంది. సోమవారం అర్ధరాత్రి ఐఎంఏ భవనంలోని ఏటీఎం సెంటర్‌కు వెళ్లిన వినియోగదారులు కొండ చిలువను చూసి భయాందోళనకు గురయ్యారు. స్థానికులు దాన్ని బంధించి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. - వరంగల్ చౌరస్తా

రీయింబర్స్‌మెంట్‌పై భగ్గుమన్న విద్యార్థి లోకం

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం సూర్యాపేట, నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సూర్యాపేటలో చేపట్టిన ధర్నాలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్యయాదవ్, నల్లగొండ కలెక్టరేట్ వద్ద బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని మండిపడ్డారు. స్కాలర్‌షిప్స్ రాకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. -నల్లగొండ/సూర్యాపేటటౌన్

జీవో 29ని రద్దు చేయాలని ఆందోళన

జీవో 29ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ పొలిటికల్ జాక్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెయిన్స్, ప్రిలిమ్స్ రెండు విభాగాల్లోనూ మెరిట్ పద్ధతులను ఉపయోగించే విధానంలో రోటలీ విధానాన్ని అన్యాయంగా రాజ్యాంగ విరుద్ధంగా కేవలం అగ్రవర్ణాలకు లాభం చేకూర్చేవిధంగా జీవో 29 ఉన్నదంటూ వారు ఆందోళనకు దిగారు. - హనుమకొండ చౌరస్తా

గ్రూప్ -1 మెయిన్స్ ప్రశ్నల్లో తప్పులు

- **ముగిసిన రెండోరోజు పరీక్ష**
- **10 వేల మంది అభ్యర్థుల డుమ్మా**

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలోనూ తప్పులు చోటుచుకున్నాయి. మూడు ప్రశ్నల్లో అక్షర దోషాలు, అచ్చుతప్పులు దొర్లాయి. వ్యాసరూప ప్రశ్నలు కావడంతో సమాధానాలు రాసేందుకు అభ్యర్థులు అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు పడ్డట్టు పలువురు తెలిపారు. రెండోరోజైన మంగళవారం జరిగిన జనరల్ ఎస్సే పేపర్‌కు 31,383 మంది అభ్యర్థులకు గాను 21,817 (69.4శాతం) అభ్యర్థులే హాజరయ్యారు. ఈ పరీక్షకు ఏకంగా 10 వేల మంది అభ్యర్థులు డుమ్మా కొట్టడం గమనార్హం. ప్రశ్నలు కాస్త కఠినంగా ఉన్నట్టు కొందరు అభ్యర్థులు తెలిపారు. మరికొందరు మాత్రం సులభంగా ఉన్నట్టు తెలిపారు. ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ -1 పేపర్ తరహాలోనే ప్రశ్నలు ఉన్నట్టు నిపుణులు విశ్లేషించారు.

జనరల్ ఎస్సే పేపర్ ప్రశ్నపత్రంలో తప్పులివే..

- మొదటి ప్రశ్నలో సామాజిక అసమానతా(త)లను అభి(ధి)గమించడానికి అన్న దోషాలు దొర్లాయి.
- వాతావరణ మార్పులను తగ్గించడంలో పునరుత్పాదక ఇంధన (వనరుల) పాత్రను వివరించండి అన్న ప్రశ్నలో వనరుల అన్న పదం లేదు.
- మరో ప్రశ్నలో చిత్రీకరణకు బదులుగా చిత్రికరణ అని వచ్చింది.

పరీక్ష కేంద్రాల్లో తాగునీటి ఇక్కట్లు

గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష కేంద్రాల్లో అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలేదు. ఘట్‌కేసర్‌లోని పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు మంచి నీరు ఇవ్వలేదు. అభ్యర్థులు అడిగితే వాటర్ బాటిల్ ఇచ్చి అందరినీ సర్దుకోమ్మన్నారు. మధ్యాహ్నం పరీక్షలు జరుగుతుండటంతో ఎండ తీవ్రత, నాలుగు గంటలకుపైగా పరీక్షకేంద్రం లోనే ఉండాల్సి ఉండగా దాహార్తిని తీర్చుకోవడానికి అల్లాడుతున్నారు.

SUPER HIT.. నేడే చూడండి

ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.00 PM | పివిఆర్-ఎర్రమంజిల్ 10.00AM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.30PM | పివిఆర్-మూసారంబాగ్ 10.30AM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 2.00PM | మిరజ్ సినిమాస్-దిల్‌సుఖ్‌నగర్ 11.00AM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30AM | మిరజ్ సినిమాస్ - చందానగర్ 12.40AM
ఐకాన్-హైటెక్ సిటీ 10.20AM | జెపి ఎ/సి-చందానగర్ 10.25 AM
గలేరియా-పంజాగుట్ట 10.45AM | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15AM
ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ 11.00 AM, 6.00 PM
రాఘవేంద్ర-జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర-గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా-అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | శెట్టిసినిమాస్-చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

మల్టీప్లెక్స్ - రూ. 200/-, సిటీ సింగిల్ స్క్రీన్ - రూ. 150/-, డిస్ట్రిక్ట్ సింగిల్ స్క్రీన్-రూ. 110/-
WATCH AND ENJOY WITH YOUR FAMILY AT LOWEST PRICE



సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.00,6.15,9.15 | విజేత70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 11.00,2.15,6.00,9.15 | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.00,6.00,9.00 | అలంకార్-లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజిగిరి 11.15 AM | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15 | రాజధాని 70- దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30, 9.30 PM | భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి -కర్మన్‌ఘాట్ 11.15 AM, 2.45 PM | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30 | సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సినిమాస్-ఖైరతాబాద్ 11.30,6.15,9.30 PM | లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00 | రామకృష్ణ 35-ఆబిడ్స్ (హిందీ) 11.15,2.30,6.00,9.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.15,10.15 | ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,4.20,10.40 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30,7.30,11.00 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,2.30,6.00,9.30 తమిళ్: 10.00, 7.30. 10.40 | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.10,1.20,4.35,7.40,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.05,1.10,7.15,10.45 | ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20,10.40 | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.10,1.10,7.35,10.45
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.30,7.40,11.10 | సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.00,4.10,10.40 | ఏషియన్‌రాధిక - కాప్రా 10.20,4.25,10.40 తమిళ్:7.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.30,7.30,11.00, తమిళ్:4.30 | అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.10,2.40,6.10 తమిళ్: 9.40 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.15,1.20,4.25,7.30,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.05,1.00,7.30,11.00 | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.0,1.20,7.30,10.50 | విజయలక్ష్మి - ఎల్బీనగర్ 1.00,10.15
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.10,1.40,7.40,11.10 | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.10,1.30,7.50,11.00 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.20,4.30,7.35,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,4.40,11.10 | మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.20,7.30,10.50 | ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,1.30,7.35,10.45
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,7.30,11.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.55,11.00 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.35,1.30,7.30,11.00 | లక్ష్మినరసింహ - మియాపూర్ 10.00,1.15,7.55,11.00 | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.25,4.30,7.35,10.40
PVR PRISM మాల్ -గచ్చిబౌలి 1.00,7.50,11.00 | ఎఎంఆర్ - మౌలాలి 10.0,1.15,4.30,7.45,11.00 తమిళ్:10.10,4.10,10.20 | జెపి ఎ/సి - చందానగర్ 10.15,1.30,4.35,7.40,10.45
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.10,11.15 తమిళ్:7.55 | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00,7.00,10.00 | ఎఎంబి - గచ్చిబౌలి 10.00,12.55,4.00,7.30, 10.30 తమిళ్: 4.15
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.15,1.10,4.30,11.10 తమిళ్:7.50 | ప్రైమాల్ - సనత్‌నగర్ 4.15, 10.30 | ఎఎఎ - అమీర్‌పేట్ 10.15,1.00,4.10,7.05,10.45
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,12.40,7.20,10.40 తమిళ్:7.40 | ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.45,4.15,10.00 తమిళ్:1.00 | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.00,3.00,8.00,11.00, తమిళ్:5.30, 10.30
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,1.10,7.50,11.10 | షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,9.30 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.20,8.00,11.15 తమిళ్: 7.40
Cinépolis సుధ - శాలిబండ 10.15,10.55 తమిళ్: 8.00 | టివోలి - సికింద్రాబాద్ 1.20,7.30,10.45
GLOBAL CINEMAS LLP

BLOCK BUSTER 2వ వారం

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15
మెగా ఎ/సి-దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | విజయలక్ష్మి-ఎల్బీనగర్ 1.30,7.40PM
వెంకటరమణ ఎ/సి-కాచిగూడ 6.15 | టివోలి-సికింద్రాబాద్ 11.00,7.40PM
శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 2.30 PM | శివగంగ-దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00PM
తాళ్కూరి-ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.30,9.30PM | షా కాంప్లెక్స్-చింతల్ 2.45,9.45PM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.40

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 3.30,6.00,8.30PM | మంత్రామాల్ - అత్తాపూర్ 2.20,8.00 PM | ప్రైమాల్- సనత్‌నగర్ 10.00
PVR ఆర్.కె-బంజారాహిల్స్ 1.30 | ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.45,7.50PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.35,7.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05, 8.00 PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.30,4.30,10.40 | ఎఎంబి - గచ్చిబౌలి 10.45, 7.20 PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00, 7.50 PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 10.50,7.40PM | ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.50 PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.30,8.00,11.00 PM | సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.30,1.10,7.40 | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.15,7.30,10.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.30,4.35,7.50 | అశోక - వై.జంక్షన్ 4.30,10.50PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.35,7.25PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,4.30,7.50PM | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40,11.00PM | జిపిఆర్ - కూకట్‌పల్లి 7.15, 10.15PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.15,7.50PM | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.10,5.10PM | ఏషియన్‌రాధిక - కాప్రా 7.30 PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.45,8.00PM | మిరజ్ సినిమాస్ - చందానగర్ 4.40,10.10PM | సినీప్లానెట్ - కొంపల్లి 4.30,10.35 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.35,11.00PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30,7.10PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.40,10.35
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.15,11.00PM | లక్ష్మినరసింహ - మియాపూర్ 5.00 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10,5.10 PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.10,10.15 PM | ఎఎంఆర్ - మౌలాలి 1.30,8.00PM | జెపి ఎ/సి - చందానగర్ 4.25,7.30,10.40
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 2.15,7.55PM | ప్లాటినమ్-అమీర్‌పేట్ 7.30
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 2.20,8.00PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 1.00, 7.30PM

ఎస్2 సినిమాస్-వరంగల్ | శ్రీనివాస - జగిత్యాల | విటోస్ ఎ/సి - మిర్యాలగూడ
జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్ | జెమిని - మంచిర్యాల
వినోద్ 70 ఎ/సి - ఖమ్మం | ఏషియన్ తిరుమల - సూర్యాపేట | ప్రతిమా - కరీంనగర్
దేవి - నిజామాబాద్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | మల్టీప్లెక్స్ - గద్వాల్
ఏషియన్‌రాజా డీలక్స్ - కరీంనగర్ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | పివిఆర్ సినిమా - ఆర్మూర్
ముక్తాఎ2శ్రీనివాస - కరీంనగర్ | గీతాప్రసాద్ - నిజామాబాద్ | మిరజ్‌సినిమాస్ - రాయచూర్